శ్రీ శుభమస్తు.

చిత్తోప రమణ శతకము.

ఈపుస్తకము

నైజాం యిలాకా నల్లగొండజిల్లా, హుజూర్ నగర్ తాలూకా

అడ్లూరు శివారు శోభనాద్రిపుర వాస్తవ్యులునగు

వేంకట శోభనాద్రి కవిచే

రచియింపబడి, ప్రకటింపబడియె.

మొదటి కూర్పు 500 ప్రతులు.

శ్రీ సీతారామాంజనేయ ముద్రాక్షరశాలయందు
మా. రాఘవాచార్యులవారిచే
ముద్రింపబడినది.

1925.

 [వెల 0—3—0.

శుభమస్తు.

శ్రీమత్పరదేవతాయైనమః.

చిత్తోపరమణ శతకము.

ఉ. శ్రీగిరిజా సరస్వతుల ♦ శీఘ్రమె విష్ణు కపర్ది స్రష్టలన్
సాగిలి మ్రొక్కి వేడుచును ♦ సారసవైరి ఖరాంశుమండలం
బాగతిచేసి తాపస వి ♦ హారత బెంపొనరించుచుండునో
నాగతులన్ విసిష్టమయి ♦ నార్యులుమెచ్చ నుతించు చిత్తమా. 1

చ. హరియును శంభుమున్ విధియు ♦ నంచితమొప్పగ మూడురూపులై
పరగను వ్యాస వాల్మికులు ♦ పండితవర్యుడు కాళిదాసుడున్
నిరుపమవేత్తలై నిలచి ♦ నిండగుయోగమ శాస్త్రకావ్యముల్
పరచితజేసి హస్తతల ♦ పాటుననుంచిరి మ్రొక్కు చిత్తమా. 2

ఉ. తిన్నగ యాంధ్రసృష్టికిని ♦ దీర్పరినన్నయ దిక్కయజ్వ పో
తన్నయు శంభుదాసుడు త ♦ దాదిని గూర్చుచునున్నవారలున్
మన్నన సార్వభౌమకవి ♦ మాటికి పెద్దన ముక్కుతిమ్మనన్
యున్న కవీంద్రకోటులకు ♦ నూరికనూఋలు మ్రొక్కు చిత్తమా. 3

ఉ. శ్రీయొకపాదమన్ బిరుదు ♦ చేకొనియుండిన కృష్ణశాస్త్రి సం
దేయునుపాయి శారద వి ♦ ధేయముగా కవిరాజటంచు తా
స్థాయినిజేసె నాయమకు ♦ సార్థకమొప్పగ కృష్ణభారతం
బీయెడ జేయుచున్న ఘను ♦ డేయని మ్రొక్కుము నిందు చిత్తమా. 4

ఉ. దేశములన్నియుం దిరిగి ♦ దెంపువహించి శతావధానముల్
జేసియు సత్కవీంద్రులని ♦ చేరువనున్న సభాదులెన్నగా
వాశికి నెక్కు తిర్పతియు ♦ వన్నెకుదెచ్చిన వెంకటేశునిన్
భాశిల మ్రొక్కు బోధను ప్ర ♦ భాశిలనీతరి నింక చిత్తమా. 5

ఉ. శ్రీయుతమైన వెల్మకని ♦ క్షీర సముద్రపు యన్వయంబలో
బాయక నయ్యన్నశౌరి ♦ పండితుపత్నియు కామమాంబకున్
నేయముతోడ పుత్రుడన ♦ నే నుదయించితి శోభనాద్రి నన్
కాయము వ్యర్థమంచు కల ♦ కాలము చింతనజేయు చిత్తమా. 6

చ. శతకము శాస్త్ర సమ్మతము ♦ శాశ్వతబోధము నిర్విచారికిన్
పతకము ముక్తహారచయ ♦ పండితయుక్తము యోగిబృంద హృ
త్పతనము మోక్షసాధనము ♦ పాతక దగ్ధము పారమార్థిక
వ్రతమునుగోరు తారకము ♦ వారక ముక్తిదమౌను చిత్తమా. 7

ఉ. సంతతి లేకయున్న మది ♦ జాలిబడున్ మనుజుండు నంతలో
సంతతిగల్గి బోయినను ♦ సార్వము పుత్రులకేడ్చు మానసం
బంత చికాకునొంది తన ♦ యాతనజెప్పను నొక్కసూను డ
త్యంతమనీషుడై చనిన ♦ యాతనిదుఃఖ మదెంతొ చిత్తమా. 8

ఉ. చింతయు జెప్పశక్యమటె ♦ ఛీ యిదిప్రాణములున్నచావుగా
కెంతొ దృఢంబు గల్గునదె ♦ నేమనిజెప్పను పూరికన్న నూ
రంతల దట్టమైన వ్యథ ♦ లంపటబెట్టదె యగ్నికీలలై
దంతరమే పురాకృతము ♦ దల్చిన దప్పదె మూఢచిత్తమా. 9

ఉ. ఎచ్చటనున్న నచ్చటనె ♦ హెచ్చుచునుండును తస్థళంబు మా
ముచ్చటదీర వాడబడు ♦ ముఖ్యము సంతతులేదులోపలన్
దిచ్చువరాలగచ్చు తగు ♦ దేయునవచ్చును వజ్రపత్తిగా
వచ్చును యచ్చుపై దిశల ♦ వానికికీర్తిని జెందు చిత్తమా. 10

ఉ. సచ్చరితంబులైన కృతి ♦ సంతతి కన్నను మిన్న యున్నదే
మచ్చికతోడ జెప్పినను ♦ మానక ముక్తి పదంబు జెందదే
యిచ్చను దీరదేసుఖము ♦ నేయడ గూడదె విన్నవించెదన్
బొచ్చము గాదు శ్రీహరిని ♦ బొందెడెటి మార్గము గల్గుచిత్తమా. 11

ఉ. భాసిల ముక్తికాంతయడ ♦ భావముజున్ని యనేక మోక్షమున్
వాసిగ దెచ్చుకొమ్ము పర ♦ వాసినివై విడబోకు నిత్యమున్

దాసికిదెమ్ము సృష్టిని మి ♦ రాశిగ జూడకుసుమ్ము నేహ్యమౌ
గాసిలబోక నిర్గుణుని ♦ గన్గొను పేరువహించు చిత్తమా. 12

ఉ. ఆశకు మేర లేదు తను ♦ వాశనుజెందకు మత్సరంబుచే
నీశుని దూరిదూర ఘన ♦ నీచములన్నియు నేనటంచు తా
నే శివమాడ్కి జిత్తులను ♦ నిందల బొందకు పాపకర్మివై
జేశిన తప్పులన్ని కడ ♦ జేయగ కృష్ణునివేడు చిత్తమా. 13

ఉ. హారికి సర్వశూన్యపద ♦ మారయు యోగిహృదాంత రంగ ము
ద్ధారికి సర్వపాపచయ ♦ దారివిదారికి యాగమాంత సం
చారికిభూరి విశ్రుతమ ♦ సార మనోమయకారికిన్ సదా
చారికి భక్తవత్సల వి ♦ చారికిమ్రొక్కుము వేగచిత్తమా. 14

ఉ. సారెకుమించి తత్వమసి ♦ జాడనుగన్గొను ధీరవై మహా
భారములైన ఘోరనృత ♦ పాలును జెందక భావభేద్యవై
నూరిక చింతసేయుమది ♦ నూర్వ్యరితోడను పొత్తుబోకు నీ
దారినిజూచుకొమ్ము సరి ♦ దానవుగమ్ము గ్రహించుచిత్తమా. 15

ఉ. గోపరిపాలికిన్ సుగుణ ♦ కోవిద హృత్పరిపంకజాళికిన్
రూపవిధాన సంచరణ ♦ రూఢికి వారణ రక్షకారికిన్
గోపనవేదికిన్ వివిధ ♦ కోమలయంగ విశేషధారికిన్
చూపున గల్పిచూడు శుభ ♦ సూచనలందగ నిందు చిత్తమా. 16

ఉ భావిశుభంబులన్ బడయు ♦ పాతక వృత్తిని జేరబోకుమీ
నేవిధమైన బాధలును ♦ నీకు చరించవు నిందు నందునన్
తీవినినుండు మాధవు ని ♦ టీవలనైన స్మరించునింక నీ
పావన భక్తిచేకొనుము ♦ భారముదీరి తరించు చిత్తమా. 17

ఉ. ఆకలి దప్పికోస మడి ♦ యాసముజేయక హర్నిశంబులన్
పాకట మొప్పశ్రీధరుని ♦ ప్రార్థనజేయుము జున్నుమీకడల్
దాకొని మ్రింగురీతి తగ ♦ ధార్మిక వృత్తిని జెందుచుండు మీ
పోకలు బోక నిష్ట పరి ♦. పూర్ణము నొందుము మూఢచిత్తమా 18

ఉ. వ్యక్తినవ్యక్తినైన తగ ♦ వ్యర్థపు మార్గమునందు జొచ్చి కా
సక్తిని మానినై పిదప ♦ యాచకవృత్తిని వేడునీపరిభా
శక్తిని విష్ణునిన్ దలచు ♦ శాశ్వతమోక్షము దెచ్చుకోమదిన్
యుక్తిని బన్నబోకు యిక ♦ నూరడిల్లై చెడిపోకు చిత్తమా. 19

ఉ. రాజసవృత్తిచేకొనక ♦ రాజ్యము లేలెటి బుద్ధిపోక నీ
రాజ్యము ముక్తిఠంబనుచు ♦ రాగవికారము లెల్లద్రుంచి నీ
రాజనమైన శ్రీహరి క ♦ లాపము గోరుము వేరుసేయకే
రాజ విరాజమానమగు ♦ రాజిత వెల్గును గూడు చిత్తమా. 20

ఉ. అక్షరమొక్కటే మిగుల ♦ యార్తినిదీర్చి త్రియక్షరాంతమై
కుక్షినినుంచి సార్వమును ♦ కుంభితపూరక మానసీకవై
యక్షర హీనతన్ బొరసి ♦ యామెడ నేక్షణ వీక్షణాకృతిన్
దీక్షవహించి జూచినను ♦ తేజము తేజము నొందుచిత్తమా. 21

శా. ఆఖట్వాంగుడనంతరూపుని మదిన్ ♦ నాలించి వైకుంఠమున్
ప్రఖ్యాతంబుగ జూరబుచ్చె గదనే ♦ ప్రాప్తంబు చింతించవే
విఖ్యాతిన్ గనడే నజామిళుడిలన్ ♦ వేపాతకానుక్తుడై
సఖ్యంబున్ భయమున్ సభక్తియుతవై ♦ సాధించుమోచిత్తమా. 22

శా. ముఖ్యంబేగద భక్తిమార్గము కలిన్ ♦ ముమ్మాటికిన్ యీశునిన్
ప్రఖ్యాతంబుగ చూపులోనదెలివిన్ ♦ ప్రజ్ఞావిశేషంబునన్
ముఖ్యంబంచు గనుం గొనంగద ♦ వెనీమూఢత్వమున్ ద్రెంచుమీ
వ్యాఖ్యానంబులు జేయబోకు హరినే ♦ వర్ణించుమోచిత్తమా. 23

ఉ. కాశికి బోయినన్ గలదె ♦ గాశిలినొందుటగాని లోననే
వాశిని జెందినట్టి వన ♦ మాలినిజూడు గళత్రిసూత్రిమై
భాశిలువాని దెల్యకను ♦ బాల్పడు దుఃఖములోన జిక్కుటే
యాశ దురాశగాదె విను ♦ నార్తిని మాధవుగోరుచిత్తమా. 24

ఉ. సాధుతనంబునన్ హరిని ♦ సార్వము నీహృదయంబు లోపలన్
బాధలులేక నెల్లెడల ♦ పాలనచేయు మటంచు మిక్కిలిన్

బోధయొనర్చు వెండియు ♦ తపోధనమున్ గయికొమ్ము వేగ మా
రాధన సేయు నిత్యమును ♦ యాపదలున్ దొలఁగంగ చిత్తమా. 25

చ. ధనమును గోరి దుష్టచరి ♦ తంబుల దూరి యనేక భంగులన్
మనమును మారి నీవికట ♦ మార్గములందున సంచరించకే
వనజ దళాక్షు పాదములు ♦ వప్పఁగబట్టి స్మరించు నంతనే
కనుగొనవచ్చు మోక్షమును ♦ కానవు నీస్థితి మూఢ చిత్తమా. 26

ఉ. వానను పంతు వైరుగతి ♦ వర్ధిలువర్ధిలు జ్ఞానమార్గమున్
మానక దెల్యుమీజడము ♦ మానుము నిశ్చల తత్వమే తగన్
బూనుము శ్రీహరిన్ గనుము ♦ పూర్ణత గైకొను శాశ్వతంబుగా
ధ్యానసమాధినిష్టగొను ♦ దాస్యము జేయు తరించు చిత్తమా. 27

ఉ. పాపములోనఁజిక్కి పరి ♦ పాకము లేక చరించుచుండి తా
లోపములెన్నొ జేయుచును ♦ లోననుయున్న విభుఁదలంచకఁ
రూప వయోవిలాసముల ♦ రూఢిని జేసి తమోంధకారమే
దాపరమంచు మోహివయి ♦ తక్షణమున్ జెడిపోకు చిత్తమా. 28

ఉ. వాప్తివిగావె బుద్ధియెడ ♦ వప్లుచువప్లుచు బోధ జేసినన్
నోపిక చేత నీమనసు ♦ నోపిపినంగ నెఱుంగ వైతివే
కోపమె విస్తరించెగద ♦ కోరికెలెల్ల నశింప సారెకున్
లోపల వేడవే హరిని ♦ లోలతఁజూడుము మూఢచిత్తమా. 29

శా. ఎన్నోజన్మలు నెత్తినావు ఘనుని నిం ♦ కెన్నో నెత్తనున్నావుగా
వెన్నుండార్త శరణ్యు వేడిననునీ ♦ విన్నంటినిన్ బాయవే
యన్నానుత్తమ జన్మలోనె గనుమీ ♦ యంధత్వమున్ బాసిహా
యున్నాదంచును శ్రీహరిన్ విడువకన్ ♦ ధ్యానించుమో చిత్తమా. 30

శా. రమ్మా మాధవు పాదసేవకును నే ♦ రమ్మా మదిన్ దల్చవే
మమ్మా ప్రాణములంతమౌనపుడు నీ ♦ వమ్మాట రానిత్తువే
గమ్మా దూతచయంబు గన్నతరి నా ♦ గమ్మాదు వేగానమై
కమ్మా యాకఫవాత పిత్తములచే ♦ కమ్మా నెట్లగున్ చిత్తమా. 31

శా. అమ్మా యాలునుబిడ్డలున్ మొగులు ని ♦ త్యమ్మామదిన్ జూడుమా
యమ్మా యమ్మెలుగాక నీమహిని నే ♦ హ్యాంబైన సంసారమున్
బొమ్మల్ నాట్యములంచుగాన నహహా ♦ బోజూతు వే మోక్షమున్
రమ్మావిష్ణుని పాదసేవకోరకై ♦ రాద్ధాంతమా చిత్తమా. 32

ఉ. తత్తరజేయుమింక గును ♦ తత్వములందున తత్వజాలమున్
హత్తినవేళ దేహమున ♦ హామికయుండునె రిత్తయానుగా
మత్తతచేత మాధవుని ♦ మానసమందున దల్చకున్న నీ
కుత్తికగోసి యంతకుడు ♦ కుంభి యఘుంబున నుంచుచిత్తమా. 33

ఉ. మోసము వచ్చునంచు మది ♦ మోహపుచింతలు బాసి తారకం
బీసనకన్ పఠించుతరి ♦ యీయెడగాక మరెప్పుడన్న న
భ్యాసము జూరబుచ్చుము న ♦ భంబనుదానిని జూడు దృష్టిచే
న్యాసముజేయుమో మిగుల ♦ న్యాయముగల్గు తరింప చిత్తమా. 34

చ. ఘటమునకొక్క యీమఠము ♦ కావలిగాదె మఠంబుసాక్షిగా
ఘఠమునుబోవు వెంటనె ఠ ♦ కారకియంతయు శూన్యరూపమై
యటులను దోచకుండుగద ♦ యారడిలోబడి పాపకర్మచే
తటుకున దుఃఖముబ్బుగద ♦ దాశరధీ యను మూఢచిత్తమా. 35

ఉ దృశ్యము నశ్యమౌగదవె ♦ దుమ్మెగజల్లిన దుమ్ముగల్యదే
వశ్యముజేయవే హరి న ♦ వశ్యముపార్ధనజేసి నేయడన్
హాశ్యము జాయకేమిట ర ♦ హాశ్యముబోధక మంచుమించులో
కాశ్యపియందు నిక్కమను ♦ కారణమున్ విడుమింక చిత్తమా. 36

మ. అరిషడ్వర్గములన్ని యాపుకొని యా ♦ నాత్మాయనాత్మన్దగన్
నిరుపేదన్గతినుండి యేకముగనే ♦ నిర్మోహివై యంతటన్
పరమున్ జేరు నుపాయముంగను మహా ♦ పాండిత్యమున్జాలు నీ
దరిజేరంగను విష్ణునామమె గదా ♦ తత్వంబిదే చిత్తమా. 37

శా. సంతోషంబని మోహపాశములతో ♦ సంసార బంధంబులో
యంతోవింతగ కేళిసల్పెదవు నీ ♦ తంతుల్ విచిత్రింబగున్

చింతన్ జేయవు ముందుకర్మగతికై ♦ ఛీ భ్రష్టువైపోవటే
కంతన్ గానవు విష్ణుసేవ ఫలమా ♦ కాంక్షించుమో చిత్తమా. 38

మ. అరవిందాసను కూర్మికర్మ ఫలమే ♦ యందొక్కటిన్ దప్పనే
మరకన్ నీమరకన్ విదల్చుకొనుమా ♦ మాయన్ విడంబించకన్
దురితంబో యఘజాలమార్గమును మున్ ♦ దూరీకృతన్ జేయగా
పరమాత్ముండగు శ్రీహరిన్ దలచునీ ♦ పాటించుచున్ చిత్తమా.

ఉ. మాటలచేతగాని మది ♦ మాటకె మార్పులజేతగాని స
య్యాటలచేతగాని హరి ♦ యంచు దలంచుము గానవేత్తవై
దీటుకొనన్ మహారసము ♦ తీపిని గ్రోలి ముదంబుగాను మా
పాటవమొప్ప సద్గురుని ♦ ప్రాభవమొందుము నింక చిత్తమా. 40

ఉ. బ్రాతములోనె పాతక స ♦ మాజములోన వశించుకొంతనే
యాత్రిపుచేష్టలన్ దుమికి ♦ యాతనదెచ్చుట నొక్కటేగదా
సూత్రికధారి శ్రీహరిని ♦ జూచెటిమార్గము జూచుకోవు నీ
శాస్త్రము జాలునింక చర ♦ సాలకుబోకుము మూఢచిత్తమా. 41

ఉ. హాటకవస్త్రధారి మరి ♦ యావను నీపయి దృష్టియుంచగా
బూటకమంచు త్రిగ్గెదవు ♦ పోకిరివై నెటువృద్ధిబొందెదో
హాటకగర్భుడాది సుర ♦ లంత నుతించెడి దివ్యరూపు నీ
వేటికి జూచి వేడవదె ♦ వెఱ్ఱివె కుఱ్ఱవె నింకచిత్తమా. 42

ఉ. బుఱ్ఱకు నెక్కదేమొ మద ♦ పూరితమైన శరీరసౌఖ్యమున్
తొఱ్ఱయుగాదె నిన్నుకడ ♦ దోఁయరె యంతకు సేవకాదులున్
గఱ్ఱనిగుఱ్ఱనేవు నిను ♦ కాల్చరె యాబడబాగ్నిలోన హా హా
వెఱ్ఱితనంబుమానిటుల ♦ వేడుము శ్రీహరినిందు చిత్తమా. 43

ఉ. అంతకుడెంతొ ఘాతకుడు ♦ నార్యులసేవను బుద్ధిదెచ్చుకో
నింతకు నింతఘోరముగు ♦ నిందెలబొందిన పాపకర్మి నీ
పంతము సాగనేర్చునె ప్ర ♦ పంచముకల్ల నిజంబుదెల్పుకో
చింతలజిక్కకే వ్యథను ♦ చింతిలబోకు తరించు చిత్తమా. 44

ఉ. ఋక్తతనంబునన్ మనసు ♦ రూఢిసిజేయక దోసకర్మలే
నొత్తుగజేసి రౌరవము ♦ నొందెదవేగతి గానవేమొ నీ
నుత్తలపాటు నొత్తుపడ ♦ నూరిక జిష్ణుని కృష్ణునేయడన్
తత్తరమొంది వేడుమిక ♦ దార్ఢ్యము తప్పకముందె చిత్తమా. 45

ఉ. రాజసమేల యీాసుశము ♦ రాజిలునే పొలుపొంది నెప్పుడున్
నాజిని పారిపోవు విల ♦ యంబుననే తమముందుజిక్కి నీ
రాజనశక్తిలేకను వి ♦ రాజమునొందవె నింకవెఱ్ఱివై
భ్రాజితవిష్ణునామ కథ ♦ భద్రము క్షుద్రము వీడు చిత్తమా. 46

శా. అభ్రింకాంకిత మభ్రమంబుగదవే ♦ యామీదశూన్యంబగున్
విభ్రాభ్రాజితమైన ముక్తములెగా ♦ విభ్రాంతిచే నుండకన్
శుభ్రంబైన మహాత్వ తేజమును తా ♦ శోధించి ముమ్మాటికిన్
నభ్రిప్రాపితుడైన శూన్యునిదయన్ ♦ యాచించుమో చిత్తమా. 47

శా. గర్భాగర్భితమైన వానినడకల్ ♦ గానంగలే రెందరో
శుభ్రాంశుండు మహోగ్రతేజమును తా ♦ జూడంగశక్తుండె యా
విభ్రాదభ్రగతుండునైనను సదా ♦ విభ్రాంతుడే నొకదా
బభ్రిజంబుగనంగలేనిది గనున్ ♦ ప్రాప్తంబుగా చిత్తమా. 48

శా. సంసారంబను సాగరంబు కడలో ♦ సంసారివై సారెకున్
కంసారిన్ గనలేక నే జడమునన్ ♦ గ్రాహ్యంబులేకున్కి నీ
సంసారంబునగూలి వ్యర్థమగు నీ ♦ సంకల్పమున్ మాయచే
హింసన్ బొందగ కృష్ణజిష్ణునిమదిన్ ♦ వీక్షించుమో చిత్తమా. 49

ఉ. కాశి గయా ప్రయాగములు ♦ కాగలవన్నియు తీర్థయాత్రలున్
జేశినలేదు దృష్టములు ♦ చేతనమందు నిరూఢిలేక నే
రాశికిబుద్బుదంబులను ♦ లాగున మాను త్యజించి సత్యమున్
వాశికినెక్కి యీహరిని ♦ వావిరిసంస్తుతి జేయు చిత్తమా. 50

ఉ. భాసురమౌని నీనడక ♦ భావము వంకర సంకటంబగున్
మోసము వచ్చునేయడల ♦ మోహపువార్ధిని బ్రుంగబోకుమా

దాసునిరీతి వేడి తను ♦ దానను భావము బొందుమిక్కిలిన్
యీసుననుండబోకు నిట ♦ నీశుని వేడు తరింప చిత్తమా. 51

ఉ. ఆయణిమాది శిద్ధులగు ♦ యందరొ తాపసమూర్తులున్ మహా
కాయజు బంధ జాలములు ♦ గట్టిమనంబున గుట్టుజేసి యా
మాయను దూరుజేసి భవ ♦ బంధములన్నియు దూసివేసి స
ర్వాయువుబెంచి యీశ్వరుని ♦ వారకబొందిరి జూడు చిత్తమా. 52

శా. ఎన్నోమార్గములన్ జొరంబడియు తా ♦ మెన్నోవిధుల్ బూనియా
వెన్నుండార్త శరణ్యరక్షకునిపై ♦ నెన్నోకధల్ బాడుచున్
మున్నోమున్ను గణించు పాతకములన్ ♦ మున్ముందుగాబోవ నీ
కెన్నోమారులు బోధజేసితిగదే ♦ నేమారకే చిత్తమా. 53

ఉ. రాగములన్ విశేష మను ♦ రాగములన్ భయమొందు వేళలన్
రోగములన్ యనేకమగు ♦ లోభములన్ తగునట్టికర్మలన్
భోగములన్ సనాతన వి ♦ ముక్తములైన యఘంబులున్ మహా
యోగములన్ని దూరమగు ♦ నో హరిసేవ తరింప చిత్తమా. 54

ఉ. కాయము నశ్వరంబనుచు ♦ గన్గొను గన్గొనకున్న పాయమే
వేయువిధంబులన్ జెడక ♦ వేడుముతోడగు నీ కుపాయమే
వాయుజుడాది గాగలుగు ♦ వారలుభాగవతోత్తముల్ సదా
ధ్యాయముసేయు యాహరిని ♦ ధ్యానసమాధిని జేర్చు చిత్తమా. 55

శా. సాకారంబను నిర్గుణంబనెడు నీ ♦ సాహిత్యమున్ దెల్యమా
ప్రాకారంబగు దేహమేపతనమై ♦ ప్రాపించకన్ నుండుచో
నీకారుణ్యపదార్థ మెట్టులగునో ♦ నీ యోచనల్ సేయవే
యాకాలున్ దెసుబోవ వెంటనె మహా ♦ నాయాసమా చిత్తమా. 56

ఉ. పాంచికభూతియా ఘటము ♦ పాపసమేళనమై కృశించగన్
మించి నయోమయంబగును ♦ మీరిన శ్వాసలతోడ నేహ్యమై
గాంచెనుచూపు విస్మయము ♦ గన్గొనుదూతల చూచినంతనే
మంచితనంబు బోవుగద ♦ మానక శ్రీహరి జేరు చిత్తమా. 57

చ. పరుడణురూపుడై నిలచె ♦ పావనమూర్తి తదేకనిష్ఠతో
నిరుపమమైన యార్తిని న ♦ నేకముగా కడతేర్చు పాపుల౯
దొరకొని జూచుచుండెనుగ ♦ దోరపుభక్తిని మ్రొక్కి మాటికి౯
పరమును గానవే హరిని ♦ పావన మూర్తిని వేడు చిత్తమా. 58

ఉ. కాయజు మోహజాలమున ♦ కన్నులుమిన్నులు జూచిభోగముల్
బాయనటంచు కామినుల ♦ బాసట బోయెదవేమొ సారెకు౯
రాయివె మోక్షమబ్బె కళ ♦ లాయివె లాహిరివైననీకు నే
తాయినిగూర్తు శ్రీహరి బి ♦ డారును వేడుమునింక చిత్తమా. 59

ఉ పుట్టుకలో మనుష్యుడను ♦ పూర్వకృతంబున బ్రాహ్మణుండనై
కట్టడికార్యముల్ సలిపి ♦ కాదనునిందెల బొందితింక నీ
పట్టుననైన శ్రీహరిని ♦ ప్రాపకమంచు స్థిరంబుగామది౯
డట్టక కాలు వీటికిని ♦ దారుణ వృత్తినిబోకు చిత్తమా. 60

ఉ. తుచ్ఛసుఖంబుల౯ మరగి ♦ తూగుచు సంతసమొందెదేమొ నీ
యిచ్చను మానుమానిక స ♦ హింపను దుర్గతి పొంతబోవగా
స్వచ్ఛమెనిచ్చలు౯ హరిని ♦ స్వాగతుజేయుము స్వప్నలబ్ధమా
పుచ్ఛముద్రొక్కు సర్పవిష ♦ పూరితమా పడిపోవె చిత్తమా. 61

ఉ. కోపముచేత పాపమును ♦ గుట్టలరీతి గణించుచుందువే
పాపముచేత దుర్గతికి ♦ పాలుపడంగ తరించనేర్తువే
బాపురె యాముదారికథ ♦ బాయుక సంతసమందుచుండవే
రేపునుమాపు లేపుమది ♦ రేచక కుంభకమందుయోగివై. 62

ఉ. తాపసులున్నజాడలును ♦ తాత్పరియంబున జూచుకోర్వమే
నోపుదు నిక్కటంబుగను ♦ నోముఫలించును సారమొందెదో
లోపములేదు నిశ్చయము ♦ లోననుపట్టి హరి౯దలంపుమీ
కాపురముండె దచ్చటను ♦ కాగల త్రోవ నుతించు చిత్తమా. 63

శా. యజ్ఞేశుండని యజ్ఞకర్తయని తా ♦ యజ్ఞం మనంబిందున౯
ప్రాజ్ఞుల్ మెచ్చగనుంచు మిక్కిలిదె నీ ♦ ప్రాప్తంబున౯ ప్రాజ్ఞచే

యజ్ఞానంబువిడంగ జేయుటిదె నా ♦ నాయచ్యుతుఁ డేడఁగా
సుజ్ఞానంబునుగల్గి మోక్షపదవిఁ ♦ జూపట్టునో చిత్తమా. 64

శా. ఆ ప్రాచీనము సంచితంబును తగన్ ♦ యామీఁద నాగామియున్
స్వప్రాళించున నిచ్ఛచేత దిగున్ ♦ సంసార వార్ధింబడున్
సంప్రాప్తంబగు నట్లుగా విధివశా ♦ న్సంసర్గభోగంబున్న దే
ఆప్రాప్తంబగు దానిప్రాప్తమగు నీ ♦ యంతస్సునన్ చిత్తమా. 65

శా. శ్రీరామా రఘురామ రామయనుచున్ ♦ చిత్తంబులో నాత్మనన్
నేరామామణి నోముపంట యనుచున్ ♦ నెందెందు ప్రఖ్యాతిగా
తోరంబొప్ప స్మరించుచున్న మదిలో ♦ ద్రోహంబులౌ దోసముల్
సారంబుల్ జెడి ఛిద్రమౌను గద ని ♦ స్సారంబుగన్ చిత్తమా. 66

ఉ. బోధను దెల్సి మానసము ♦ బొందనపోవగ నీకసార్వమున్
మాధవుపాద చింతనలు ♦ మగ్నముగా వచియించుచుండు మీ
బాధలుదొల్గు యాపదలు ♦ బోరు నశించును విష్ణుమందిరా
రాధనగల్గు ముక్తిపద ♦ మారయ గాంతువు నిచ్చ చిత్తమా. 67

శా. సన్న్యాసంబున లేదు చాలజపముల్ ♦ సాధించినన్ లేదు నీ
సన్న్యాకార్యంతపు మాటలన్ వినిననే ♦ యాయుంతలో పోవునే
వన్యంబుల్ సములంపు యాత్రలనుచున్ ♦ వర్తించెనన్ లేదుగా
ధన్యోస్మీన్ యని చిత్తశుద్ధిగ నాకన్ ♦ దల్చంగదే చిత్తమా. 68

మ. శతసర్పంబులు చుట్టుజుట్టిన గలిసె ♦ చాంచల్యమౌనప్పుడే
కతనన్ దల్తువు రామనామము సదా ♦ గ్రాహ్యంబు నున్నప్పుడే
వ్రతముల్ నిష్ఠను నిష్ఠగానడువుమీ ♦ ప్రాప్తంబు మంచైనచో
వెతలున్ బోవును ముక్తికారణమగున్ ♦ వేవేగనో చిత్తమా. 69

ఉ. గోచరమౌ పదార్థమును ♦ గోరుట నెక్కువగాదు మిక్కిలిన్
సూచనచేనగోచరము ♦ జూడగ గోరుము శక్తిచేతనే
వాచక వృత్తిచేత భవ ♦ బంధములన్ విడనాడి హెచ్చునా
లోచనచే వచించనిది ♦ లోచనసౌజ్ఞను సంతసంబుగా
దాచిన వస్తువంచు తమి ♦ దీరనుతించుము వేగచిత్తమా. 70

ఉ. గవ్వలు రాల్చురీతిగను ♦ గ్రాహ్యముతోడుత కర్మబంధముల్
నువ్వులు రాలుకాయులన ♦ నూరిక ద్రోయుము చిత్తశుద్ధిగన్
బువ్వను దిన్నమాడ్కి పరి ♦ పూర్ణసుఖంబును బొందు వేగమే
చివ్వకుబూని తస్కరుని ♦ చేష్టలబోక తరింతు చిత్తమా. 71

శా. వేదాంతంబులు గీతలర్థములు నీ ♦ వేమేమి గన్గొందువే
మోదంబందుచు భక్తిమార్గమున నా ♦ మోదించు ముమ్మాటికిన్
భేదంబేమియు లేక జిష్ణునియడన్ ♦ ప్రీతిన్ మనోవ్యక్తిచే
నాదబ్రహ్మమునందు జిక్కుము సదా ♦ నాహ్లాదమా చిత్తమా.

ఉ. క్రోధముచేత పాపమును ♦ గూడును కొండల పెంపుగాను నీ
క్రోధముచేత హృద్వనవి ♦ గోచరమా కడుదుఃఖసంపదన్
క్రోధము యాలవాలమయి ♦ కూర్చును శూలములున్నచాడ్పునన్
క్రోధమువీడ శ్రీ హరిని ♦ గోరుముగోరుము మూఢచిత్తమా. 73

చ. తృణమును నేటబడ్డగతి ♦ త్రోయును దుర్లభమా సుడిన్బడన్
పణుకును బట్టలేవు మది ♦ పారుడు వేగము బోవవచ్చునే
పాణికను వృక్షమూలమును ♦ పొంతనుబట్టిన నీదనేర్తువే
వణికుని సాక్షి సాక్షియగు ♦ వద్దహరిన్ తగవేడు చిత్తమా. 74

ఉ. కుమ్మరపుర్వు యావటము ♦ గూడుము పద్మము యందుబిందువుల్
గొమ్మవి పాటినీకు గుణ ♦ కోవిదవైదరి ముట్టునున్నిటన్
సొమ్మనిగోరు యాపరుని ♦ సోహమనస్కునిగాను జూడు నీ
జుమ్మరులన్ని బాయునిక ♦ చోద్యము గైకొను నిందుచిత్తమా 75

మ. నిముషంబున్ విడబోకుమింక హరినే ♦ నీయోగదృష్టంబునన్
తిమిరంబుల్ విడితేజరూపివగుచున్ ♦ తత్త్వార్థతన్ గందువే
భ్రమలన్ బాయుము నిర్గుణానుభవమున్ ♦ ప్రాపింప నిర్దోషివై
క్రమ మొప్పంగను వెల్గులోన వెలుగై ♦ కల్యాణతన్ చిత్తమా.

ఉ. వాయసవృత్తిగా దిరిగి ♦ వ్యాసటబొందుచు నెన్నొభంగులన్
బాయని పాపపుంజముల ♦ పాలునసీగి తరించరేని నీ

కాయము నస్థిరంబనుచు ♦ కామితముల్ విడద్రోసివాక్కుల
ధ్యాయము సేయు శ్రీహరి న ♦ వారిత మొప్పగనింక చిత్తమా. 77

శా. అష్టావింశతి దుష్టనరకములనే ♦ యాశింపకన్ వేగమే
దృష్టాదృష్టములన్ని గన్గొనుచు నీ ♦ దృష్టంబులౌ దోసముల్
స్రష్టన్దూరక బాపుకొమ్మనిట నీ ♦ సౌఖ్యంబు పెంపొందగా
విష్ణున్దల్చుము నేకమానిసివి నై ♦ వేవేగమో చిత్తమా. 78

శా. చుట్టున్ జుట్టుకొ నీదువారు వరుసన్ ♦ జూపుల్ విడంబించగా
పట్టీయంచు వచింతురార్తవమునన్ ♦ బట్టంగయాదూత వే
గట్టన్ నోరునులేక నేడ్చెదవహా ♦ కాఠిన్యబంధంబులన్
దట్టన్బోక హరిన్ దలంపుమిహామున్ ♦ దప్పించునో చిత్తమా. 79

ఉ. హాయినిలేదుగా మనము ♦ నంతకు నంతకు క్షీణమైనచో
వేయిని వెంటరావ్వగద ♦ వేగమె నాహరి పాదసేవచే
హాయినిగమ్ము మీయెడను ♦ యారడినొందక నుండుమాటికిన్
ద్రోయుము నీకళంకములు ♦ దోర్బలశక్తిని మూఢచిత్తమా. 80

ఉ. పూరినయాకులున్ నుదక ♦ పూరితమై తగుభోజనంబుగా
దూరములందు వన్యముల ♦ తోరముతోడుత నున్న నేమి వి
స్తారత జంబుకాకమృగ ♦ సంచరణాకృతిగా మునీశ్వరుల్
జేరుట నెట్లుముక్తి హరి ♦ చింతనులేక తరింపచిత్తమా. 81

ఉ. కారణమౌనె కర్మలు న ♦ కారణమౌ జన రంజితార్థమై
ధారుణి జేయుచుందురది ♦ తప్పక వచ్చును మోక్షసాధనే
కారణమౌను తత్వమును ♦ గన్గొని ధ్యానముసేయ శ్రీహరిన్
చేరు నుపాయముల్ గలదు ♦ చింతనసేయుము నింకచిత్తమా. 82

చ. గృహము నరణ్యమొక్కటిగ ♦ గూర్చి విరాగముతో దిగంబరుల్
గుహలను పట్టణంబు లను ♦ కూలముతోగత వ్రీడులైననౌ
నిహమున గార్ధభంబులును ♦ నిట్టుల దిమ్మరులై చెరించవే
తహతహలేల శ్రీహరిని ♦ దల్చుము మోక్షముగల్గు చిత్తమా. 83

ఉ. వేదము శాస్త్రముల్ జదువ ♦ వేడుకగల్గిన లేదు దానిచే
మోదముగాదు బ్రహ్మమును ♦ మూగపదార్థము తెల్విలోననే
భేదముదెల్సి సెప్పను న ♦ భేద్యమవద్య మగోచరంబు నా
మీదనుజూడు కల్యమిక ♦ మీదను తొందర జేయు చిత్తమా. 84

ఉ. యోగులు గంగవడ్డలను ♦ యోగముల్ నివసించ నేమియా
భోగములంది జన్మమృతి ♦ పోకడల్దగు నెట్లుజూచు నా
లోగము బ్రహ్మ విష్ణుశివ ♦ రూపముల్దగు నెట్లుజూచునా
యోగములేల శ్రీహరిని ♦ యోచన జేయుమునింక చిత్తమా. 85

చ. యొకయొక పూటభుక్తిగొని ♦ యూరకుపోష్యము లెన్నొజేసి తా
నొక నియమంబు నేర్పరచి ♦ నోర్పున కాయము శోషిలంగనే
సుకరములేదు మూఢునకు ♦ సొంపుగ మాయత్యజించి విష్ణునిన్
సకలము నీవెయంచు మది ♦ జాటిన మోక్షముగల్గు చిత్తమా 86

ఉ. కాయము నొంతొ దండనము ♦ గాగను జేసిన ముక్తిగల్గునే
మాయనుగూడి జ్ఞానమును ♦ బాసితివింకను పుట్టమీదనే
బాయక నెన్నిగొట్టినను ♦ బాయునె ప్రాణము కాలసర్పముల్
వేయువిధంబుల్ హరిని ♦ వేడిన మోక్షము గాదె చిత్తమా. 87

చ. జటలనుబారు బెంచి తన ♦ సాధన డాంబికవృత్తిబూసియే
నటునిటు వేషధారియగు ♦ నాతనిజూచి భ్రమించులోకముల్
పటుతరమైన జ్ఞానియని ♦ బల్కుదురంతెయుగాక నిశ్చయం
బెటువలెగల్గు మాధవుని ♦ నేర్పడ వేడక యున్న చిత్తమా. 88

ఉ. మృత్తును భస్మమున్ మిగుల ♦ మూర్ఖత దుమ్ముశరీర లేపనం
బొత్తుగ జేసినన్ గలదె ♦ యూరక మానవ కోటికెయ్యెడన్
నిత్యమువాపి మృత్తుకను ♦ నిండుగబూతిని బొర్లుచుండ దే
సత్యముతోడ శ్రీహరిని ♦ సాకుమటంచును వేడు చిత్తమా. 89

శా. సంసారంబు సుఖంబుగాదనుచు తా ♦ సాధించునే విజ్ఞుడున్
సంసారంబుననుండి జూడవలెగా ♦ సంయోగమా యోగమున్

కంసారిన్ గనలేక బ్రహ్మవిదుడే ♦ కర్మంబునున్ బాయకన్
హింసంబొందును కర్మబ్రహ్మలవిడన్ ♦ నేహ్యంబిదే చిత్తమా. 90

ఉ. చెప్పిననన్ని జ్ఞానమున ♦ సేయగవచ్చు ముకుందుసాక్షిగా
నెప్పుడు చిత్తశుద్ధిగను ♦ నేమరకుండగదల్చు మోక్షియా
తప్పక జ్ఞానహీనుడయి ♦ తంతులుజూపిన లోకమందునే
గొప్పయుపేంద్రునిన్ దలచ ♦ కోరికెలెల్ల ఫలించు చిత్తమా. 91

మ. తవతాపంబును పాపమున్ ఘనముగా ♦ తప్పింపనే రూపునన్
యవికారాది సమూహభావమును నే ♦ యాసింపకన్ బ్రహ్మమై
నవిలోమాదివిలోలతన్ దిరుగునా ♦ యాయ్రాశ సంపాదివై
మవలన్ నుండుము మోక్షసాధనముకై ♦ యాచించుమో చిత్తమా.

శా. జ్ఞానాజ్ఞానవిభక్తులన్ దెల్యనే ♦ జ్ఞానంబు సాహిత్యమున్
గానన్ లక్షిత లక్షణంబులు గణాల్ ♦ గావింపగాలేను యే
దానన్ జెప్పితినో శతంబులగు నీ ♦ తాత్పర్యసంబోధనల్
మానంబందున చక్రినిన్ దలుచు స ♦ న్మానించనో చిత్తమా. 93

ఉ. శ్రీ శివవాణి యద్భుతపు ♦ చిన్మయరూపము నెల్లదాల్చినన్
దోసిలినొగ్గి తన్మయత ♦ త్రోవ నెరుంగక యున్నభర్తలన్
రాశికిదెచ్చి శక్తిని వి ♦ రాజముగా గనుపింప జేసిరే
వాసిగమూలమై నిలచి ♦ వర్ధిలజూచు పరాంబ చిత్తమా. 94

ఉ. ధారణలోన జూచినను ♦ దారుణమేగద తారుమాడ్కినా
ధారము గాగనుంగొను త ♦ దావలముచ్చటలన్న సూచనల్
సూరిజనాను కూలమగు ♦ స్థూలముసూక్ష్మము శూన్యమైన-చో
దారముపట్టునన్ వెలుగు ♦ తానని యోచన జేయు చిత్తమా. 95

చ. పరుడు పరాత్పరుండనుచు ♦ భావములోదలపోసి యన్యమున్
నురచిత్రివేణి సంగమము ♦ మక్కువచేగని పైవెలుంగునే
వెరువక జూడునేననెడు ♦ వింతపదార్థము గొమ్ము మిక్కిలిన్
సరసమునైన నామధుర ♦ సంబును గ్రోలుము వేగ చిత్తమా. 96

ఉ. ధీరస మొప్ప నిర్గుణ మి ♦ దే యని దేహని యాచకార్తిచే
దూరము వెంటదాకు మిక ♦ తోరముతో శుభదాయి వాడు వే
కోరిక జెల్లునే వివిధ ♦ కోమల తేజము లబ్బుచుండు నే
సారెకు శ్రీహరిన్ దలుచు ♦ సంపదలన్నియు గల్గు చిత్తమా. 97

ఉ. భాగవతార్థ తత్వమును ♦ బాగుగ నీమన మందునుంచి నీ
యోగములెల్ల జూడు పర ♦ యోగములన్ బడబోకు సమ్మతిన్
భోగపదంబులందు పరి ♦ పూర్ణము జెందు మనంతు నీశునిన్
బాగుగ వేడుకొమ్ము సుల ♦ భంబగు మోక్షముగమ్ము చిత్తమా.

చ. వ్యయమును సేయ సమ్మతము ♦ మూలఘటించదు భావుకంబుగన్
రయమున దుష్టవృత్తిని ని ♦ రామయమానటు జేయుమింక నే
నయమునుదీశి వేగను వి ♦ నాయక రూపము దాల్చి నిర్గుణా
మయమగు కర్మసాక్షి వని ♦ మానక ధ్యానము జేయు చిత్తమా. 99

చ. నియతిని జెల్లు కాలమది ♦ నేర్పునొకింతయు లేకమూఢులై
కయితముచేత కిల్బిషము ♦ గానటియించిన వానితోఁ ప్రివలే
బయలును గాదె యంతకుని ♦ భావములో తగదాగియుండు నే
నియమముతోడ శ్రీహరిని ♦ నీవు తరింప స్మరించు చిత్తమా. 100

ఉ. సంతతిలోన ముఖ్యమగు ♦ సంతతియే కృతిగాన దీని నే
సంతతి రాదు ధాత తన ♦ సంతతిపూర్ణము జేయ లేదుని
స్సంతతిగా నొనర్చు కవి ♦ సంతతులే గొనియాడ తారకా
సంతతినుండు దాక రవి ♦ చంద్రుల పోకడనుండు చిత్తమా. 101

ఉ. నెవ్వరు భక్తిచే కొనియు ♦ నివ్వటిలంగను నున్నవారలో
చివ్వన లేచి మార్గమని ♦ చేరిపఠింపుచు నున్నగాని యా
నవ్వుచు విన్న వ్రాసినను ♦ నాయకముత్యసరుల్ జనార్దనుం
డివ్వగ కోరినారనుచు ♦ సింపుగ మోక్షమునిచ్చు చిత్తమా. 102

ఉ. వెంకట శోభనాద్రికవి ♦ వేమరుబోధకమైన పద్యముల్
కింకర బాధలుండొలగ ♦ కీర్తికి మూలముగాగ సెప్పెనో

రింకల చిల్కపల్కులకు ♦ దిత్తలొనర్తురె బెంచువారు యే
వంకను చెర్కుతీపియును ♦ వార్తలెరుంగరె నింక చిత్తమా. 103

శా. విద్వాంసుండనుగాను వ్యాకరణమా ♦ విఖ్యాతి నే గాంచనే
విద్వాంసుల్ బహుమంది లక్షణములన్ ♦ వేర్వేరుగా మెంచిర౯
సద్వృత్తి౯ మదినుంచి మెచ్చినధర౯ ♦ సంకల్ప మీడేరుగా
మద్వంశంబు తరింపవ్రాసితిని నే ♦ మామాటికి౯ చిత్తమా. 104

చ. కనుగొన శాలివాహన శ ♦ కాబ్దమునొక్కటి యున్మిదంబుపై
వినగను నాలుగేడువిధి ♦ వెంటను లెక్కగు క్రోధనాబ్దము౯
పనిగొన మాసమాశ్వీజము ♦ బొల్పడ శుక్ల త్రయోదశిందున౯
అనయము నేస్మరించుటకు ♦ యార్తిని సెప్పితి నింక చిత్తమా. 105

సంపూర్ణము.
